

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 111 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 19, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# అణగారిన "జీవితాలకు" ఆసరా

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రూపం దాలుస్తుంది

### అసెంబ్లీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరించిన సభ

### 2026 జనాభా లెక్కల ఆధారంగా 18 శాతానికి పెంచి సహాయం చేస్తా సీఎం

### మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కృషి ఫలించింది

### దేశస్థాయిలోనే క్రిటికల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిన సీఎం రేవంత్ రెడ్డి

### ఎస్సీలది సుప్రీంకోర్టు విజయం బీసీలది సీఎం హుందాతనపు ఫలితం

### పోరాటాలకు తెరలించడం తదుపరి సమస్యను సామరస్యంగా సాధించుకుందాం

### రాగద్వేషాలకు పోయే సమయం కాదిది

### రాజకీయాలకు అతీతంగా అసెంబ్లీ చర్చలు సాగడం అత్యంత గౌరవం

### ఏదైతేనేం రాష్ట్రంలో ప్రధాన సమస్యలు సాధించబడ్డాయి

**డాక్టర్ బరిగెల శివ**









హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఎస్సీ వర్గీకరణ అమలుతో ప్రాణ త్యాగాల ఫలితాల విజయం ప్రపంచ స్థాయికి చేరిందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం అత్యంత విలువైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ అమలుకు ఆమోదం తెలపడం అణగారిన ఎస్సీ వర్గీల జీవితాలలో ఆశలు చిగురింపజేయడమే కాకుండా అణగారిన వర్గాలకు ఆసరాగా, బాసటగా,అభివృద్ధి ప్రదాతగా ,నిలిచిందని మెచ్చుకున్నారు. రాజకీయ స్వార్థాలు వీడితేనే అంతిమ విజయాలు అద్భుతంగా ఉంటాయని తెలియజేయడానికి ఎస్సీ వర్గీకరణ అమలు ప్రముఖమైన ఉదాహరణగా పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల హక్కుల ఆధారంగా ఆయా కులాలకు రిజర్వేషన్ ఫలాలను పక్కగా అమలు చేసి తీరాలన్నారు.విద్య, ఉద్యోగము ,రాజకీయము ,నామినేటెడ్ పదవులతో పాటు, కాంట్రాక్ట్ టెండర్ల విధానాలలో ఆయా రిజర్వేషన్ ఫలాలను అమలుపరిచే క్రమంలో గతంలో లాగా కాకుండా నిజాయితీని పాటిస్తూ తగిన న్యాయం చేసి అనగారిణ వర్గాలను అభివృద్ధి వర్గాలుగా తీర్చిదిద్దడంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషించాలని ఆశించారు. ఇకపై అన్యాయం జరిగితే అది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమేనని తెలిపారు. దివి 18 మార్చ్ 2025 తెలంగాణ అసెంబ్లీ సమావేశంలోని చర్చలు దేశ చరిత్రతో పాటు ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే విధంగా సామరస్యమైన, సాంకేతికమైన ,సంపూర్ణమైన, సాహసవంతమైన,చర్చలు కొనసాగి సఫలమైనాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా బీసీలు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేసి... చేసి... అలసిపోయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ కులగణను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2016లో అమలుపరిచిన 37శాతం బీసీ రిజర్వేషన్కు గాను ప్రస్తుత అసెంబ్లీలో జరిగిన బీసీల రిజర్వేషన్ అమలు ప్రకారం 42 శాతానికి పెంచి ఏకగ్రీవ తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్రంలోని

- మిగతా 3లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఉద్యమమే గెలిచింది ఊపిరై నిలిచింది





- తాతా మీకు వందనం మీరు తారస పడితే ధన్యులం
- మందకృష్ణనన్న గుండె ధైర్యం మరపురాని మరోచరిత్ర
- మీరు కార్చిన కన్నీరు బొట్టు నేడు చరిత్తై నిలిచింది
- ఉద్యమ వీరుడా మీ త్యాగానికి ఏమిచ్చిరుణం తీర్చుకోగలం
- చిరకాలం మిమ్మల్ని గౌరవిస్తాం కలకాలం మిమ్మల్ని అభిమానిస్తాం
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

చరిత్రకారుని ఉద్యమ పోరాటానికి ఫలితం దక్కిన వేళ అసెంబ్లీ సమావేశం అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఏకాంతంగా కలుసుకొని మనసువిప్పి మాట్లాడుకున్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘమైన ఉద్యమ పోరాటాన్ని అలసట లేకుండా కొనసాగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జీవిత చరిత్రను పుస్తక పఠనంలో లిఖించాలని బహుజన వర్గాలు బేశరతుగా డిమాండ్ చేస్తున్నాయి. ఎంతో నిష్టగలిగిన పోరాటాన్ని కొనసాగిస్తే తప్ప ఇంతటి అద్భుతమైన విజయాన్ని చేరుకోలేమనేది నేటి దినంతో స్పష్టంగా తేలిపోయింది.రాజకీయ ప్రలోభాలు, ఆర్థికపరమైన అడ్డంకులు, ఉద్యమ పరమైన నిర్బంధాలు, వ్యక్తిగత కష్టాలు,అక్రమ కేసుల నిర్బంధాలు,జైలు జీవితాలు, ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ప్రాణత్యాగాలు పద్మశ్రీ మందకృష్ణ జీవితంలో మరుపురాని చరిత్రను మిగిల్చాయి.పోరాడితే ఇలాగే పోరాడాలనే ఆదర్శవంతమైన జీవితాన్ని మన ముందు కొనసాగించి మనమందారం ఆదర్శవంతులం కావాలని ఆశించి మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మందకృష్ణ మాదిగ.రానున్న కాలం మాదిగ జాతీయులకు అండగా నిలవడం కోసం మరో శాంతియుతమైన పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తే మేమంతా మీతోనే అంటూ ప్రముఖులు సైతం కదలి వస్తున్నారు.2026 సంవత్సరాన్ని సంపూర్తిగా విశ్వాసంతో గెలవగలిగితే మనం అనుకున్న 11 శాతం రిజర్వేషన్ పొందగలమని దాని కోసం ఇప్పటి నుండే కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి.ఐక్యతను వీడొద్దు ఉద్యమ స్ఫూర్తిని మరవద్దంటూ (పెద్దాయన) మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చెప్పిన సూచనలను జీవితాంతం పాటిస్తూ, అనుసరిస్తూ, కొనసాగిస్తానని జై భీమ్ సంస్థల చైర్మన్ హామీయిచ్చారు.



## వర్గీకరణ అమలులో మానవత్వం చాటిన నేతలు

అన్ని పార్టీలు సమిష్టి అంగీకారం తెలిపాయి
కలిసికట్టు విజయం కలకాలం నిలుస్తుంది
పోరాటమే విజయం... ఆనందంతో కూడిన ఫలితం
ఏకగ్రీవ తీర్మానంతో మార్మోగిన నిశ్శబ్ద వాతావరణం
కలిసికట్టు విజయంలో ప్రధానమైన నాయకుడు సీఎం
అసెంబ్లీ తీర్మానాన్ని అభినందిద్దాం....
ఆదర్శంగా తీసుకుందాం
డాక్టర్ బరిగెల శివ

4



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## కరుడుగట్టిన సమస్యలను కాలానుకూలంగా పరిష్కరించాం

- నా జన్మ ధన్యమైంది సీఎం రేవంత్ రెడ్డి
- 18 శాతం ఎస్సీ రిజర్వేషన్ అమలు బాధ్యత నాదే
- 2026 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ పెంపుకు సంపూర్ణ మద్దతిస్తాను
- పోరాటాలను గౌరవించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంది
- అసెంబ్లీ హుందాతనానికి నేటి దినం నిదర్శనం
- సహకరించిన మంత్రులు అధికారులకు అభినందనలు
- ప్రజల మేలుకొరకు చేసే పనిలో విలువ ఉంటుంది
- అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

# ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ

## సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు, వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యయసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

## ధరలతో సామాన్యుల కుదేలు

**విజయవాడ, మార్చి18(జై భీమ్ న్యూస్):**

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతున్నారు. బియయం మొదలు పప్పులు ఉప్పుల ధరలు అందనంతగా పెరిగి పోతున్నాయి. కూరగాయల ధరలు మండుతున్నాయి.

### ఆత్మపరిశీలనచేసుకోని మాయావతి బిజెపిలో బిసిలకు పెరుగుతున్న ఆదరణ

**న్యూఢిల్లీ, మార్చి18(జై భీమ్ న్యూస్):**

ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గగాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరినామాలు పాఠం నేర్పాయి.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### అప్పడే ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి

**నిజామాబాద్, మార్చి18(జై భీమ్ న్యూస్):**

ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజలులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు.రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కు వైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు సిద్ధమవుతుండడంతో కూలర్ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. చెరకు, లస్సీ, మజ్జిగ, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్స్ లాంటి పలు రకాల పానీయాల జ్యూస్ సెంటర్లలో లభిస్తున్నాయి.

## ప్రేమ మధురమైన అనుభూతి ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, మార్చి18(జై భీమ్ న్యూస్):**

భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు.

## సునీతా.. ఈ మిషన్ లో మీరు విజయం సాధించాలి : ప్రధాని మోడీ




న్యూఢిల్లీ : భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ 9 నెలల తర్వాత భూమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సునీతా విలియమ్స్‌కు లేఖ రాశారు. మీరు భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సుమారు తొమ్మిది నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉన్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున గం.3.27 నిమిషాలకు వారు భూమి పైకి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. మీరు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ మా హృదయాలకు దగ్గరగానే ఉన్నారని పేర్కొన్నారు. భారత ప్రజలు మీరు ఆరోగ్యంగా ఉండాలని, ఈ మిషన్‌లో మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మీరు తిరిగి వచ్చిన తర్వాత భారత్ లో పర్యటిస్తారని ఆశిస్తున్నాం అని మోదీ లేఖలో తెలిపారు.

## కిలాడీ లేడీ అరెస్టు

### విచారణలో బయటపడ్డ ఘోరాలు

**వరంగల్, మార్చి18(జై భీమ్ న్యూస్):**

కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురుని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని పోలీసులు చెబుతున్నారు.

# అణగారిన "జీవితాలకు" ఆసరా

మొదటి పేజీ తరువాయి

60 శాతం పైబడిన బీసీలకు సంపూర్తిగా న్యాయం చేసే విధంగా చట్టబద్ధతను తీసుకురావడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనంగా భావించాలన్నారు. మనసుంటే మార్గాలు ఉంటాయి ప్రతిభ ఉంటే పనితనంలో చూపించవచ్చుననే భావనకు ఇటు ఎస్సీ వర్గీకరణ అటు బీసీ వర్గీకరణ ఒకేరోజు తీర్మానించి ఆమోదించి న్యాయం చేయడం అనేది ముమ్మాటికి చరిత్ర లాంటిదేన్నారు. ప్రస్తుతం అమలుపరిచిన ఎస్సీ వర్గీకరణ 15శాతం రిజర్వేషన్లను 2026 సంవత్సరంలోని జనాభా లెక్కల ఆధారంగా కచ్చితంగా 18 శాతానికి పెంచి సంపూర్తి న్యాయం చేసే బాధ్యత తనదేనంటూ ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం, వాగ్దానం చేయడం,సానుకూలంగా స్పందించడం ఎస్సీ వర్గీకరణ అంశానికి శాశ్వత పరిష్కారం లభించే విధంగా ఉందన్నారు. స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అణగారిణ వర్గాల కోసం ఒక మెట్టు దిగి హామీ ఇవ్వడం అనేది చాలా అరుదు అన్నారు. అలాంటిది తనే స్వయంగా స్పష్టతనివ్వడం ఎలాంటి ఉద్యమాలకు తావివ్వకుండా ఉందన్నారు. ఏ ప్రభుత్వమైనా ఏకకాలంలో సమన్యాయం చేయాలంటే ఎంతో కష్టపడాలన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాల పోరాటం 30 సంవత్సరాల ఉద్యమాలకు చెందిన ఎస్సీ వర్గీకరణను పరిష్కరించడం కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత విలువతో కూడిన విజయంగా చరిత్రలో రాసుకునే గొప్ప అంశం అన్నారు. దానితోపాటు బీసీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచి అసెంబ్లీలో ప్రతిపాదించి దానిని ఆమోదించి బీసీ రిజర్వేషన్ల పోరాటాలను గౌరవించిందన్నారు. ప్రధాన సమస్యలపై పరిష్కారం మార్గాలు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు, అణగారిన వర్గాల ఆశయాల కొరకు పనిచేస్తుందని మరొకసారి నిరూపించుకుందన్నారు. అదే క్రమంలో ఇల్లు లేని పేదలకు తగిన విధంగా సహాయం చేస్తూ ఇల్లు నిర్మించాలని కోరారు. సామాన్య ప్రజల విజ్ఞప్తిని ప్రభుత్వ పెద్దలు పట్టించుకోని... పట్టించుకోకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నాడనే ధీమా ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఉద్యమాలను అణిచివేస్తుందనే పేరును ప్రభుత్వం తొలగించుకోవాలన్నారు. ఎన్నో అద్భుతమైన పనులకు పరిష్కార మార్గాలను కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమాలపై ఆంక్షలు విధించాలే తప్ప అరెస్టులు, అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులకు తావివద్దన్నారు. లిఖితపూర్వకమైన హామీలతో ఉద్యమకారులను కట్టడి చేయవచ్చునని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరుమోసిన ఉద్యమకారులలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాజకీయాలకు అతీతంగా కుల వర్గీకరణను భుజాల మీద వేసుకొని 30 సంవత్సరాలు ఆటుపోటులు మోసి ఎస్సీ వర్గీకరణ, ఎస్సీ రిజర్వేషన్ల పోరాట ఫలితాల కోసం కృషిచేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దేశ స్థాయి ఉద్యమకారుడుగా గుర్తింపు సాధించాలన్నారు. ప్రభుత్వం,ప్రతిపక్షం ,రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వం అనే తారతమ్య భేదంలేకుండా ప్రజా శ్రేయస్సు కొరకు, ప్రజల సంక్షేమం కొరకు, అవినీతి పరుల ఆగడాలను సమాజం ముందు దోషులుగా నిలబెట్టడం కొరకు, భూకబ్జాలను ధైర్యంగా ఎదుర్కొంటూ కథనాల రూపంలో చరిత్రలు సృష్టించబడే విధంగా జై భీమ్ పత్రికలో రాయడమే కాకుండా స్వతహాగా పోరాటాలు కొనసాగిస్తుండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జై భీమ్ సంస్థ నిర్మాణం పోరాటాల కోసమే పుట్టిందని గడిచిన 10 సంవత్సరాల చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు. రాజ్యాంగం రక్షణ ఊపిరిగా భావిస్తున్న నేను భారత రాజ్యాంగం ఆశయాలను సాధించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,రాహుల్ గాంధీని ప్రధాని మోడీని మెప్పించి తీరానన్నారు. త్యాగాలతో సాధించుకున్న విజయాలకు ఆనందభాష్పాలతో కూడిన గౌరవాలు దక్కడం ఇంత చిన్న వయసులో మొదటిసారిగా చూస్తున్నానన్నారు. అలజడులు,ఉద్యమాలు,నిరసలు పోరాటాలు, ప్రాణ త్యాగాలు, అన్నిటి విలువే ఇప్పుడు మనం సాధించుకున్న విజయాలన్నారు. ఇటు ఎస్సీ వర్గీయులు అటు బీసీ వర్గీయులు అసెంబ్లీ తీర్మానాన్ని గౌరవించాలన్నారు. మార్పులు, చేర్పుల కొరకు అవకాశం తప్పకుండా ఉందని ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వడాన్ని అన్ని వర్గీయులు తప్పకుండా గౌరవించాలన్నారు. మితిమీరన విశ్వాసంతో ఉద్యమాలకు తావిచ్చినట్లయితే సాధించుకున్న విజయాలు ప్రశ్నార్థకంగా మారే ఆస్కారం ఉందన్నారు. అన్ని వర్గాలు సంయమనం పాటిస్తూ సహనంతో సాధించుకున్న రిజర్వేషన్లను చట్టబద్ధత రూపంలో అమలుపరచుకోవడం కోసం శ్రద్ధ చూపిస్తుండడంతో పాటు రానున్న కాలంలో రావలసిన పైపెచ్చు రిజర్వేషన్ల అమలు కొరకు శాంతియుతమైన పోరాటాలను చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఎంతో వెనుకబడిపోయిన ఎస్సీ వర్గీయులు అభివృద్ధి చెందాల్సిన అవసరంతో పాటు అన్ని విధాలుగా ఎదగాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఒకరకంగా చెప్పాలంటే మెదడు చింపుకొని ఆలోచన చేస్తూ నివేదికలు సిద్ధపరచిన మంత్రులు దామోదర రాజనర్సింహ,ఉత్తంకుమార్ రెడ్డి,దుద్దిల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ధనసరి సీతక్క,మల్లు రవి ఎంపీ ఇతర సభ్యులతో పాటు కమిషన్ చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరు చేసిన అనుభవ ప్రయత్నాలు ఒకేత్తైతే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన రెండు అంశాలకు న్యాయం చేసే విధంగా సాహసం చేసి రెండు అంశాలను అసెంబ్లీలో అమలుపరచడం ఊహించని గొప్పతనమన్నారు. జై భీమ్ సంస్థల చైర్మన్గా రానున్న రోజుల్లో రిజర్వేషన్ల అమలు సవ్యంగా జరగడానికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని హామీ ఇస్తున్నానన్నారు. పోరాటంలో విజయం ప్రతిభలో ఆమోదం రెండింటిని కలిపితే అణగారిన వర్గాల అభివృద్ధి ఫలితం అంటూ ఉద్బోధించారు.నా అణగారిన వర్గాలకు మేలు జరగబోతున్నందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కొనసాగింపు వారసునిగా ఆనంద భరితుడను అవుతున్నానన్నారు.

# కరుడుగట్టిన సమస్యలను కాలానుకూలంగా పరిష్కరించాం

**నా జన్మ ధన్యమైంది సీఎం రేవంత్ రెడ్డి**
**18 శాతం ఎస్సీ రిజర్వేషన్ అమలు బాధ్యత నాదే**
**2026 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ పెంపుకు సంపూర్ణ మద్దతిస్తాను**
**పోరాటాలను గౌరవించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంది**
**అసెంబ్లీ హుందాతనానికి నేటి దినం నిదర్శనం**
**సహకరించిన మంత్రులు అధికారులకు అభినందనలు**
**ప్రజల మేలుకొరకు చేసే పనిలో విలువ ఉంటుంది**
**అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్లను పెంచడానికి సహేతుకమైన విధానం పాటించాల్సి ఉన్నందున 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఆ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టిన 'షెడ్యూల్డు కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్'బిల్లుపై ముఖ్యమంత్రి మాట్లాడారు. రిజర్వేషన్లను పెంచడంతో పాటు దామాషా ప్రకారం గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు."ప్రస్తుత రిజర్వేషన్లను పెంచాలంటే సహేతుకమైన విధానం పాటించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా అందుబాటులో ఉన్నాయి. చట్టపరంగా ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం కనుక 2026 జనాభా లెక్కలు చేపడితే ఆ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుంది" అని వివరించారు. షెడ్యూల్డు కులాలకు మరింత ప్రయోజనం చేకూర్చే విషయంలో ప్రభుత్వం పారదర్శకమైన కార్యాచరణ చేపడుతుందని, ఇలాంటి విషయాల్లో భేషజాలు లేకుండా అందరినీ సంప్రదించి వారి అభిప్రాయాల మేరకు ముందుకు వెళుతామని వివరించారు. షెడ్యూల్డు ఉప కులాల వర్గీకరణ బిల్లు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియకు శాసనసభ పార్టీలు రాజకీయాలకు అతీతంగా పూర్తి స్థాయిలో మద్దతు పలికినందుకు సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించడం ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా అభివర్ణించారు. వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పించారు.కృష్ణమాదిగ గారితో పాటు చాలా మంది 30,35 ఏండ్లపాటు జరిగిన వర్గీకరణ పోరాటంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడం, ఆ కుటుంబాల్లో విద్యావంతులుంటే రాజీవ్ యువ వికాసం పథకం కింద చేయూతనందిస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు.ఎస్సీల్లో రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ జరగాలని 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం,ఆ తర్వాత జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నియామకం,ఆ కమిషన్ నివేదిక, తదుపరి అంశం సుప్రీంకోర్టుకు చేరడం వంటి ఎస్సీ వర్గీకరణ అంశంలో చోటుచేసుకున్న సంఘటనల పరిణామ క్రమాన్ని ముఖ్యమంత్రి వివరించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ఎస్సీ శాసనసభ్యులందరూ ఒక కమిటీగా ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ వాదనను బలంగా వినిపించడం,సుప్రీంకోర్టు తీర్పు వెలువడటం, ఆ వెంటనే వంద శాతం అమలు చేస్తామంటూ శాసనసభలో ప్రకటన చేసిన పరిణామాలను వివరించారు.సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో దామోదర రాజనర్సింహ , శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ధనసరి అనసూయ సీతక్క ,లోక్ సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి గారితో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు, ఆ ఉపసంఘం సూచన మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ నియమాకం, కమిషన్ పనిచేసిన విధానం, నివేదిక వంటి అంశాలన్నీ ముఖ్యమంత్రి సభలో వివరించారు.కమిషన్ 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా విభజించడం, సామాజిక, విద్య, ఆర్థిక పరంగా పూర్తిగా వెనుకబడిన వర్గాలను గ్రూప్ 1 కింద 15 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 1 శాతం రిజర్వేషన్, మధ్యస్థంగా లబ్దిపొందిన కులాలను గ్రూపు 2 కింద 18 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 9 శాతం రిజర్వేషన్, గణనీయంగా ప్రయోజనం పొందిన కులాలను గ్రూపు 3 కింద పరిగణిస్తూ వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసిన అంశాలను తెలియజేశారు.ఈ అంశంపై శాసనసభ చర్చలో పాల్గొన్న సభ్యులకు,పార్టీలకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

**హెల్మెట్ ధరించి వాహనం నడపాలి**
**అరుణోదయ డిగ్రీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు**




వరంగల్ జై భీమ్ న్యూస్

వాహనం నడిపే వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాన్ని నడపవలెను ట్రాఫిక్ నిబంధనలను పాటించి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని అరుణోదయ డిగ్రీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు అన్నారు. నెహ్రూ యువ కేంద్ర యువజన వ్యవహారాల క్రీడాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెంట్ దేవీలాల్ ఆదేశాల మేరకు జాతీయ భద్రత పురస్కరించుకొని హనుమకొండ భీమారం శ్రీ అరుణోదయ డిగ్రీ పీజీ కళాశాల కరెస్పాండెంట్ గుంటుక అరుణ చైర్మన్ కిరణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ముఖ్యంగా యువతహెల్మెంట్ సీట్ బెల్ట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలి ఎక్కువ ప్రమాదంలో అధికంగా తలకు గాయాలయి వాహనదారులు మృతి చెందుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలి మీపై ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంబాల కోసమైనా ప్రతి వాహనదారుడు హెల్మెట్ సీట్ బెల్టు ధరించి వాహనం నడపాలని తెలిపారు. మనదేశంలో రోజుకు ఎంతోమంది ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు దాని వలన వారి కుటుంబాలు రోడ్డుపైన పైన పడే పరిస్థితి ఏర్పడుతుంది. దాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు కూడా రూల్స్ ను పాటించాలని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర పూర్వపు వాలంటరీ, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మండల రాజేష్ మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు ఎక్కువ గురవుతున్నారు వాహనదారుడు వాహనాన్ని ఆపి ఫోన్ మాట్లాడాలి ఒకే బైక్ పై ముగ్గురు పోవడం వలన ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నారు. స్కూల్ పిల్లలు రోడ్డు దాటేటప్పుడు సిగ్నల్స్ ను ట్రాఫిక్ ను చూసుకుంటూ జాగ్రత్తగా రోడ్డు దాటవలెను, సైకిల్ తొక్కేవారు రోడ్డుపైన కాకుండా వాళ్లకు ప్రత్యేకంగా ట్రాక్ ఉంటుంది ఆ ట్రాక్ పైన సైకిల్ తొక్కలి వాకింగ్ చేసేవారు రోడ్డుపైన కాకుండా గ్రౌండ్ లో చేయాలి ట్రాఫిక్ రూల్స్ ను పాటించి వారి గమ్యస్థాలను సురక్షితంగా చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుమన్, విజయ్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత గడువు మార్చి 31నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని సీతారాంపురంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మితమవుతున్న పౌల్ట్రీ ఫార్మ్ మదర్ యూనిట్, డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని గురించి అధికారులను, సంబంధిత రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. దుర్గం పేట గ్రామంలో ఈజీఎస్ కింద నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. స్థానికులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెరలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీజీ ఐపాస్ ఆన్లైన్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ డా సత్య శారద**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో(టీజి - ఐ పాస్/ డిఐపిసి) జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ మీటింగ్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీజీ ఐపాస్ చట్టం ద్వారా వివిధ శాఖలకు సంబంధించి పరిశ్రమలు నెలకొల్పుటకు ఇప్పటివరకు 52 యూనిట్లకు గాను 84 దరఖాస్తులు వచ్చాయని అందులో 52 యూనిట్లకు మంజూరు అనుమతులు ఇవ్వడం జరిగిందని, 11 యూనిట్ల దరఖాస్తులు అసంపూర్తిగా ఉన్నందున పూర్తి సమాచారం కోరడమైనదని ఆరు ప్రతిపాదనలను తిరస్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా వివిధ శాఖల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి మంజూరుకు అనుమతులు ఇచ్చే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేయాల్సిందిగా జిఎం ఇండస్ట్రియల్ అధికారి రమేష్ ను ఆదేశించడం అయినది. ఈ కమిటీ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి, కుడా పట్టణ, పురపాలక(డిటిసిపి) సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలులో మానవత్వం చాటిన నేతలు

**అన్ని పార్టీలు సమిష్టి అంగీకారం తెలిపాయి**
**కలిసికట్టు విజయం కలకాలం నిలుస్తుంది**
**పోరాటమే విజయం... ఆనందంతో కూడిన ఫలితం**
**ఏకగ్రీవ తీర్మానంతో మార్మోగిన నిశ్శబ్ద వాతావరణం**
**కలిసికట్టు విజయంలో ప్రధానమైన నాయకుడు సీఎం**
**అసెంబ్లీ తీర్మానాన్ని అభినందిద్దాం....ఆదర్శంగా తీసుకుందాం**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

సమిష్టి చర్చల విజయం సారూప్యతను సంతరించుకుంటుంది అనడానికి అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరు అద్దం పడుతున్నాయని డాక్టర్ ,బరిగెల శివ అన్నారు. ముఖ్యనేతలంతా ఏకమై మరపురాని విజయాన్ని షెడ్యూల్ కులాలకు షెడ్యూల్ తెగలకు బహుమానంగా అందించడం అశేష విజయమన్నారు.మనం చేసే మంచి చరిత్రలో నిలుస్తుంది అనడానికి అన్ని పార్టీల షెడ్యూల్ కులాల నాయకులు మనసు విప్పి మాట్లాడిన మాటలను స్పష్టంగా అర్థం చేసుకోగలమన్నారు. అసెంబ్లీలో మాట్లాడిన ముఖ్య నేతల ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ చివరగా మంత్రి దామోదర రాజనర్సింహ కష్టానికి ఫలితం దక్కిందని గర్వంతో చెప్పారు.

**ముఖ్య నేతల మాటలు..**

**ఎస్సి వర్గీకరణ బిల్..**

1. దామోదర రాజనర్సింహ,మంత్రివర్యులు
2. ఉత్తమకుమార్ రెడ్డి, మంత్రివర్యులు
3. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,కాంగ్రెస్
4. గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్
5. కొనింటి మాణిక్ రావు, బిఆర్ఎస్
6. కడియం శ్రీహరి, బిఆర్ఎస్
7. పాయల్ శంకర్, బీజేపీ
8. మహ్మద్ మాజిద్ హుస్సేన్, ఎంఐఎం
9. కూనంనేని సాంబశివరావు, సిపిఐ
10. వేముల వీరేశం, కాంగ్రెస్
11. వేముల ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్.
12. కెఆర్ నాగరాజు కాంగ్రెస్,

**దామోదర్ రాజా నర్సింహా, కాంగ్రెస్**



సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ చట్టాలు తెచ్చింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు

ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా ప్రకటించుకున్నాం

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ఎప్పుడూ కట్టుబడి ఉంది

మహనీయుల పోరాట ప్రతిఫలమే పూనా ఒప్పందం జరిగింది

1931లో తొలిసారి అణగారిన వర్గాలను గుర్తించారు

1950లో మళ్లీ 60 కులాలు వచ్చాయి

హైదరాబాద్ రాష్ట్రంలో 32 కులాలు ఉన్నాయి

1950లో మళ్లీ 60 కులాలు వచ్చి చేరాయి

వివక్ష కారణంగానే దేశంలో కులాలు పుట్టుక వచ్చాయి

వర్గీకరణ కోసమే జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్

దళిత కులాలను నాలుగు గ్రూపులుగా విభజించాలని చెప్పింది

ఎస్సీల్లోని నాలుగు గ్రూపులకు 15 శాతం రిజర్వేషన్లు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరణకు అనుకూలం

సుప్రీం తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణపై కమీటీ వేశాం

**ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్**



సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ముందుకు వెళ్తాం

ఎస్సీ వర్గీకరణపై అన్ని వర్గాలు మద్దతు ఇచ్చాయి

ఎస్సీ వర్గీకరణపై సీఎం చిత్తశుద్ధితో పని చేశారు

వర్గీకరణ చేపట్టడం మా అదృష్టంగా భావిస్తున్నాం

30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని అన్ని పార్టీలు, వర్గాలు మాట్లాడుతాయి

ప్రత్యేక రాష్ట్రంలో ఈ అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాం

2018 ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారు ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ స్పష్టమైన హామీ ఇచ్చారు

పంజాబ్ , హర్యానా తమిళనాడు ఎస్సీ వర్గీకరణ ఏవిధంగా అమలౌతుందో పరిశీలించడానికి కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది

ఎన్నికల్లో హామీ ఇచ్చి... ఇప్పుడు చట్టం చేశాం

ఫైనల్ రిపోర్టు ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొచ్చాం

59 షెడ్యూల్డ్ ఉప కులాల్లో వెనుకబాటుతనాన్ని గుర్తించాం


గ్రూప్ వన్ కి 1 శాతం,

గ్రూప్ -2 కి 9 శాతం,

గ్రూప్ -3 5 శాతం రిజర్వేషన్లు

2011 లెక్కల ప్రకారం రిజర్వేషన్ల కేటాయింపు జరిగింది

**అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్**



ఎస్సీ వర్గీకరణ ఒక సామాజిక న్యాయం

మన రాష్ట్రంలో మన వర్గాలకు సమాన అవకాశాలు రానున్నాయి

గతంలో మా కులాలకు అన్యాయం జరిగింది

అనేక అంశాల్లో వెనుకబడ్డాం

ఎస్సీ వర్గీకరణ కోసం పెద్దఎత్తున ఉద్యమం చేపట్టాం

**కె. మాణిక్ రావు, బీఆర్ఎస్**



ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ మద్ధతు తెలియజేస్తుంది

ఉద్యమ సమయంలోనూ మద్దతు ప్రకటించాం

ఎస్సీ వర్గీకరణ 30 ఏండ్ల కల


తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014 లో అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపారు

అప్పటి ప్రధానమంత్రికి ఎన్నోసార్లు వినతులు ఇచ్చాం

బీఆర్ఎస్ ఎంపీలు కూడా పార్లమెంట్ లో పోరాటం చేశారు

సుప్రీం కోర్టు తీర్పు చాలా సంతోషం

**కడియం శ్రీహరి, ఎమ్మెల్యే**



అన్ని రాష్ట్రాల్లోనూ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలి

ఎస్సీ వర్గీకరణ చేయడం చారిత్రాత్మకం

ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ చిత్తశుద్ధితో పని చేశారు

ఎస్సీ వర్గీకరణతో దేశానికి రాష్ట్రం ఆదర్శం కాబోతుంది

కేంద్ర సర్వీసుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

దళితుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారు

**పాయల్ శంకర్, బీజేపీ**



అధ్యక్షా ..

ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ కల సాకారం అయింది

సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వచ్చింది

తెలంగాణ ఉద్యమంలో అన్ని పార్టీలు కలిసివచ్చాయి


ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ విషయంలోనూ అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి

మందకృష్ణ మాదిగ పోరాటం ఈ సందర్భంగా మాట్లాడుకోవాలి

ఆయన పోరాటాన్ని అందరూ అభినందించాలి

ఇటువంటి బిల్లులుల అరుదుగా అసెంబ్లీ ముందుకు వస్తాయి

**కూనంనేని సాంబశివరావు, సీపీఐ**



వర్గీకరణ పోరాటానికి శుభం కార్డు పడింది

తెలంగాణ నాలుగో రాష్ట్రంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టింది

ప్రభుత్వానికి అభినందనలు

ఇంకా పలు వర్గాల్లో అనుమానాలు నెలకొన్నాయి

వర్గీకరణ పెద్ద ముందడుగు .. రాబోయే రోజుల్లో కష్టనష్టాలు అంచనా వేయాలి

అందరీ ఆమోదంతో ఆమోదించుకున్నాం.

కొన్ని కులాలు అసంతృప్తితో ఉన్నాయి

వారికి కూడా న్యాయం జరగాలి

రాజకీయ పార్టీలు కొన్ని అంశాలకే పరిమితం చేయాలి

స్వార్థం కోసం కులాలను ఉపయోగించుకుంటున్నారు

మాల, మాదిగ కులాల్లో తెలివైన వాళ్లు ఉన్నారు

అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించారు

2026 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ ఉండాలి

రెల్లి సామాజిక వర్గాన్ని గ్రూప్ -3 లో కలిపారు

వర్గీకరణ అమలయ్యేలా కేంద్రంలో చట్టం తేవాలి

వర్గీకరణతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరకదు

దళిత కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలి

ఆరోగ్య శ్రీ పరిమితి లేకుండా అమలు చేయాలి

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించాయి

వెనుకబడిన వర్గాల వారికి ఎక్కువ అవకాశాలు కల్పించాలి

**వేముల వీరేశం, కాంగ్రెస్**



ఇది చారిత్రాత్మకమైన రోజు

దశాబ్దాలుగా ఈ రోజు కోసం ఎదురు చూస్తున్నాం

ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకెళుతోంది

అనేక వేదికల మీద ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి మాట్లాడారు

బీజేపీ అధికారంలో ఉండి ఎందుకు వర్గీకరణ చేపట్టలేదు

మీకు వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు ఆలస్యం చేశారు

**వేముల ప్రశాంత్ రెడ్డి,బీఆర్ఎస్**



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది

మా నాయకుడు కేసీఆర్ ఎప్పుడూ వర్గీకరణ మద్దతుగానే ఉన్నారు

ఎస్సీ వర్గీకరణ అంశంలో మంద కృష్ణ మాదిగ వారికి మద్దతుగా నిలిచారు

20 ఏండ్లుగా ఒకే మాటపై ఉన్నాం..

అధికారంలోకి రాగానే 2014 నవంబర్ లోనే ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్రానికి పంపాం

సభా తీర్మానాన్ని ప్రధాని గారికి ఇవ్వడం జరిగింది

నాటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించింది

సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణపై వాదనలు విన్పించేందుకు లాయర్ ను పెట్టడం జరిగింది

ఇప్పుడు వర్గీకరణ కోసం ప్రభుత్వం కార్యాచరణ తీసుకున్న మా పార్టీ మద్దతు ప్రకటిస్తుంది

**కేఆర్. నాగరాజు, కాంగ్రెస్**



ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువచ్చిన ప్రభుత్వానికి అభినందనలు

ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది

30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నాం

అనాదిగా మా జాతులు ఊరికి చివర ఉండేవి

40 ఏళ్లుగా రావణకాష్టంలా ఉన్న సమస్యలకు ఈ బిల్లుతో పరిష్కారం లభిస్తుంది

గ్రామాల్లో ఇంకా ఎస్సీల పట్ల వివక్ష పోలేదు

దేశమంతా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ జోడో యాత్రలో డిమాండ్ చేశారు

ఎస్సీ వర్గీకరణ కోరుకున్న వాళ్లు మాలలకు వ్యతిరేకం కాదు

**ప్రధానమైన అంశాలు వాటి సారుప్యత..**

**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పీచ్ పాయింట్స్:**



దళితుల దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేరుస్తున్న మా నాయకుడు, విజినరీ లీడర్ గౌరవ ముఖ్యమంత్రి

రేవంత్‌రెడ్డికి, కేబినెట్ సబ్‌కమిట్ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, ఇతర సభ్యులకు “నా” హృదయపూర్వక ధన్యవాదాలు. సామాజిక న్యాయ సాధికారతకు బాటలు వేస్తున్న నిబద్ధత గల నాయకుడు, దార్శనికుడు మా ముఖ్యమంత్రిగారు. కుల గణన, బీసీల రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ అంశాలే ఆయన దార్శనికతకు తార్కాణం. ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటిది కాదు, స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే ఈ డిమాండ్ మొదలైంది. వర్గీకరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జరిగాయి. ఎంతో మంది త్యాగాలు చేశారు.వారందరికీ ఈ సందర్భంగా మాదిగ సమాజం తరపున నా కృతజ్ఞతలు, అమరవీరులకు జోహార్లు అమరుల ఆశయాలను, దశాబ్దాల మాదిగల ఆకాంక్షను ఈరోజు గౌరవ సీఎం రేవంత్‌రెడ్డి గారు నెరవేరుస్తున్నారు. వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 6 నెలల్లోనే వర్గీకరణ చట్టం చేసుకుంటున్నాం. ఇది కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్, రేవంత్‌రెడ్డి గారి కమిట్‌మెంట్. 2025 ఫిబ్రవరి 4వ తేదీ(సోషల్ జస్టిస్ డే), మార్చి 18వ తేదీలు చరిత్రలో నిలిచిపోతాయి. గతంలో ఓసారి వర్గీకరణ చేసినా, కోర్టు తీర్పులతో అది నిలిచిపోయింది. నాటి వర్గీకరణకు, నేటి వర్గీకరణకు పెద్దగా తేడా లేదు. కేవలం 1.78 లక్షల జనాభా ఉన్న 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయి. మొత్తం మాదిగల్లో ఈ 26 కులాల జనాభా 3.43 శాతమే కావడం గమనార్హం. మిగిలిన 33 కులాలూ, పాత గ్రూపుల ప్రకారమే కొనసాగుతున్నాయి. ప్రపంచంలో అనేక దేశాల్లో వర్ణ వివక్ష, బానిసత్వం ఉంటే, మన దేశంలో అత్యంత నీచమైన అంటరానితనం ప్రజలను పీడించింది. 19వ శతాబ్దంలో అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, ఆత్మగౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలె, మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు ఎందరో పోరాటాలు చేశారు. తత్ఫలితంగా ఉపశమన చర్యలు, సంఘ సంస్కరణలు ప్రారంభమయ్యాయి. 1931లోనే తొలిసారి కుల గణన చేశారు. 1936లో షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించారు. మహనీయుడు అంబేద్కర్ పోరాట ఫలితంగా దళితులకు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. విద్యతోనే సమాజ పురోగతి, అభివృద్ధి అని నమ్మిన వ్యక్తి అంబేద్కర్, అందుకే విద్యావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఆర్థిక స్వావలంభన కోసం ఉద్యోగాలు, పాలనలో భాగస్వామ్యం కోసం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించారు. కానీ, ఆ రిజర్వేషన్ల ఫలాలు షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికీ వారి వారి జనాభా ప్రాతిపదికన పంపిణీ కాలేదు అధ్యక్షా. ఇదే దళిత సమాజంలో ఆందోళనకు, అసంతృప్తికి కారణమైంది. స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే, 1965లోనే ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు బీఎన్ లోకూర్ కమిటీని అప్పటి ప్రభుత్వం నియమించింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అవసరాన్ని నాడే ఆ కమిటీ గుర్తించింది. మా వాటా మాకు, మా హక్కులు మాకు కావాలని ప్రజలు ఆందోళన చేయడంతో 1975లోనే పంజాబ్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసింది. 1990వ దశకం నాటికి ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఉదృతమైంది. ఫలితంగా నాటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు గారి నేతృత్వంలో 1996లో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. వెనుకబాటుతనం, జనాభా, చారిత్రక నేపథ్యం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను 4 గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది. కమిషన్ సూచనల మేరకు 2000వ సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాలను %ూ, దీ, జ, ఐ% గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేశారు. అత్యంత వెనుకబడిన రెల్లి, దాని ఉపకులాలను గ్రూప్ %ూ%లో చేర్చి, వారికి కమిషన్ సూచనల ప్రకారం అదనపు ప్రయోజనం కల్పించారు. వారి జనాభా ప్రకారం 0.25 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉండగా, 1 శాతం రిజర్వేషన్ కల్పించారు. దీన్నే ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ అన్నారు. కోర్టు కేసులు, సుప్రీంకోర్టు తీర్పుతో 2004 నుంచి వర్గీకరణ ఆగిపోయింది. 2006లో దవిందర్ సింగ్ వర్సెస్ పంజాబ్, కేసుతో పంజాబ్‌లోనూ వర్గీకరణ ఆగిపోయింది. నాటి నుంచి గతేడాది వరకూ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. 2023 డిసెంబర్‌లో ప్రజలందరి దీవెనతో రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ వెంటనే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ కేసులో, వర్గీకరణకు అనుకూలంగా వాదించేందుకు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్‌ను నియమించాం. సుదీర్ఘ విచారణ, వాదోపవాదనల అనంతరం గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తుది తీర్పును ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చునని పేర్కొంది. వర్గీకరణకు ఎంపిరికల్ డేటాను ప్రమాణికంగా తీసుకోవాలని చెప్పింది. “వర్గీకరణ లేకుండా, షెడ్యూల్డ్ కులాలలోని అత్యంత అణగారిన వర్గాలు రిజర్వేషన్లలో వారి చట్టబద్ధమైన వాటాను పొందలేరు” అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. “రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాలను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడానికి, చట్టాలను రూపొందించడానికి ఆర్టికల్ 341 అడ్డురాదు.”అని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతో కాకుండా, అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని సూచించింది. ఇందుకోసం అక్షరాస్యత, వృత్తి, జనాభా, ఉద్యోగవకాశాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రమాణికంగా తీసుకోవాలని ఆదేశించింది. దీన్నే సుప్రీంకోర్టు ఎంపిరికల్ డేటాగా వర్ణించింది. ఎంపిరికల్ డేటా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిప్రకటన చేశారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటన చేశారు. ఇచ్చిన మాటను నిలుపుకునే లక్షణం మా నాయకుడిది. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించి, వర్గీకరణను అమలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించిన సబ్ కమిటీ, దీనిపై మరింత అధ్యయనం అవసరం అని భావించింది. హైకోర్టు రిటైర్డ్ జడ్జితో వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి, అధ్యయనం చేయించాలని సూచించింది. రిటైర్డ్ జడ్జి, జస్టిస్ షమీమ్ అక్తర్ ఛైర్మన్‌గా వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలోని పాత పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను కమిషన్ తెలుసుకున్నది. ప్రజల నుండి మొత్తం 8 వేలకుపైగా విజ్ఞాపనలను కమిషన్ స్వీకరించింది. ఎస్సీల జనాభా, అక్షరాస్యత, ఉపాధి,విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక స్థితిగతులు మరియు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది. 82 రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి, 199 పేజీల నివేదికను ఫిబ్రవరి 3, 2025 న ప్రభుత్వానికి సమర్పించింది. 59 షెడ్యూల్డ్ కులాలను I, II, III మూడు గ్రూపులుగా విభజించాలని వన్ మ్యాన్ కమిషన్ సిఫారసు చేసింది. సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15 కులాలను మొదటి గ్రూపులో చేర్చారు. వీటి జనాభా 1,71,625 (మొత్తం %ాజ% జనాభాలో 3.288శాతం). సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా అత్యంత వెనకబడి ఉన్నందున ఈ గ్రూప్‌కు ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ ఇచ్చి, వారి జనాభా శాతానికి మించి 1% రిజర్వేషన్ కేటాయించారు. సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా మధ్యస్థంగా ప్రయోజనం పొందిన 18 కులాలను గ్రూపు 2లో చేర్చారు. ఈ 18 కులాల జనాభా 32,74,377 ఉండగా, వీరికి 9% రిజర్వేషన్లు కేటాయించారు. సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా మెరుగైన ప్రయోజనం పొందిన 26 కులాలను గ్రూప్ 3లో చేర్చి, వారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.పాత ఎ గ్రూపులోని 4 కులాలు, పాత బి గ్రూపులోని 10, పాత సి గ్రూపులో 20 కులాలు ఇప్పుడు కూడా అవ్వే గ్రూపులో కొనసాగుతున్నాయి.

**పాత వర్గీకరణకు, కొత్త వర్గీకరణకు తేడా ఎక్కువగా లేదు..**

మొత్తంగా 33 కులాలు పాత, కొత్త వర్గీకరణలో యథావిధిగా కొనసాగాయి. కొత్తగా చేరిన వాటాల, వల్లువాన్ కులాలతో కలిపి 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయి. ఈ 26 కులాల జనాభా 1,78,914(మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో ఈ 26 కులాల జనాభా శాతం 3.43 మాత్రమే) సామాజిక, ఆర్థిక పరిస్థితులు, చారిత్రక నేపథ్యం కారణంగా షెడ్యూల్డ్ కులాలను 2 లేదా 4 గ్రూపులుగా వర్గీకరించడం ఆచరణ సాధ్యం కాదు అని కమిషన్ తన అధ్యయనం ద్వారా తేల్చింది. ఎస్సీ సమాజాన్ని “అభివృద్ధి చెందిన” “అభివృద్ధి చెందని” 2 గ్రూపులుగా విభజించడం వలన వనరుల పంపిణీలో అసమతుల్యత మరియు అసమానతలకు దారితీస్తుందని సూచించింది.ఎంపిరికల్ డేటా కమిషన్ అధ్యయనం ప్రకారం.. 4 గ్రూపులుగా వర్గీకరించే స్థాయిలో షెడ్యూల్డ్ కులాల మధ్య తేడాలు లేనందున, 3 గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది.

**ఆత్మగౌరవానికి మించింది ఇంకేమీ లేదు..**

మా వాటా, మాకు కావాలన్న 30, 40 సంవత్సరాల ఆకాంక్ష ఈరోజు నెరవేరుతోంది. వర్గీకరణ ఏ కులానికీ వ్యతిరేకం కాదు, ఇది కేవలం సోషల్ జస్టిస్. కాంగ్రెస్ మొదట్నుంచీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నది. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ వచ్చిన వెంటనే, నేను సీఎం గారికి తెలిపాను. సీఎం ఒక్క క్షణం కూడా సంకోచించకుండా, జడ్జ్‌మెంట్ వచ్చిన గంటలోనే వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేశారు. వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటించారు.. అంతేకాదు, ఆరోజు నుంచి కొత్తగా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదు. 6 నెలల్లో ప్రక్రియ పూర్తయి, చట్టం వచ్చేలా మా నాయకుడు రేవంత్‌రెడ్డి గారు కృషి చేశారు. ఇది ఆయన కమిట్‌మెంట్, నిబద్ధత, దార్శనికత్వానికి నిదర్శనం. ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం నా అదృష్టం, గతంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఇప్పుడు వర్గీకరణలో భాగస్వామిగా ఉండడం నాకు దక్కిన అదృష్టం అధ్యక్షా.. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని కోరుకునేవారంతా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సభ సంపూర్ణంగా వర్గీకరణను ఆమోదిస్తుందని ఆకాంక్షిస్తూ.. సెలవు తీసుకుంటున్నాను మంత్రి దామోదర రాజనర్సింహ బావోద్వేగులైనారు..



# మైనర్ బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్టు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్‌కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాల ప్రకారం ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, మైనర్ బాలిక, వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి, గంజాయి త్రాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడిరచడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితురాల్కైన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో, దీనికి సిద్దపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమయి బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇంస్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్ళే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంత పాటు కొన్ని మైనర్ నిందితురాలి ప్రియుడ్కైన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్‌తో కలిసి బాలికను తీసుకవెళ్ళి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్‌కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితుల్కైన షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్‌లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగొలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడ్కైన షేక్‌సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్‌ఫోన్లో చిత్రికరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు). ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం,ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్‌లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు






**ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం**
**కేవీపీఎస్ హన్మకొండ జిల్లాస్థాయి సమావేశంలో**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ రాంనగర్ కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు.

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు. కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ధూడేపాక రాజేందర్, ముడుసు నారాయణ, గబ్బెట రాంకుమార్ దానబోయిన రాంబాబు జిల్లా నాయకులు అంబాల రవీందర్, వేలు సుమన్ సదానందం, భాస్కర్ దామర రాజు, నరేష్ చందర్, వేల్పుల రవి, గజవెల్లి మొగిలి కుమార్, సుభద్ర, సుకర్ణ సౌజన్య, లావణ్య, శారద, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థుల్ని చూసి భయపడుతుంది

**జున్న రాజు యాదవ్, పెండ్లి పురుషోత్తంరెడ్డి, పోషాల ప్రవీణ్ గౌడ్, చిర్ర ప్రేమ్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

దేశ స్వాతంత్ర్యం కోసం వందేమాతర ఉద్యమం మొదలుకొని.. విప్లవోద్యమాలకి.. అనేక ప్రజా ఉద్యమాలకి.. ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి గుండెకాయలా ఉండి దేశంలోనే గొప్ప చరిత్ర, పేరు ప్రతిష్ఠలు కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు చేయకుండా సర్క్యులర్ లు తీసుకరావడాన్ని,రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనను నిరసిస్తూ మంగళవారం అసెంబ్లీ ముట్టడిస్తారనే అనుమానం ఉన్న నేపధ్యంలో విద్యార్థి నాయకులను అక్రమ అరెస్ట్ లు చేయడం అప్రజాస్వామికమని దీన్ని విద్యార్థి సంఘాలు తెలంగాణా సమాజమంతా తీవ్రంగా ఖండించాలని విద్యార్థి నాయకులు జున్న రాజు యాదవ్, పెండ్లి పురుషోత్తంరెడ్డి, పోషాల ప్రవీణ్ గౌడ్, చిర్ర ప్రేమ్ పిలుపునిచ్చారు. తెల తెల వారుతుండగానే పోలీస్ లు ఇంటి నుండి విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకోవడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల్ని చూసి భయపడుతుందని, అనేక మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అపసవ్య దిశగా పయనిస్తుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అసభ్య పదజాలంతో దూషిస్తూ కేసీఆర్ ని మార్చురీకి పంపిస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం అమానవీయమని, రాష్ట్రంలో విద్యాశాఖకి ప్రత్యేక మినిస్టర్ ని నియమించాలని, గురుకులాల్లో జరుగుతున్న మరణ మృందంగాలని ఆపాలని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రభుత్వ హాస్టళ్లలో వసతుల్ని మెరుగుపరచాలనీ, స్కాలర్ షిప్ లు, ఫీజు రియాంబర్స్మెంట్ లకు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.



## పోలీస్ కమిషనర్‌ను మర్యాపూర్వకంగా కలసిన ఏసీబీ అధికారులు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ అధికారులు డిఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్లు ఎస్.రాజు, ఎల్.రాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పోలీస్ కమిషనర్ పలు విషయాలపై ఏసీబీ అధికారులతో ముచ్చటించారు.

## కేయూ జేఏసీ ఉద్యమ నాయకులు యార బాలకృష్ణ ముందస్తు అరెస్టు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఓయూలో విద్యార్థులు, మేధావులు నిరసన తెలిపే హక్కును నిషేధాన్ని వ్యతిరేకిస్తూ, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అసెంబ్లీ ముట్టడి భాగంగా కేయూ జేఏసీ ఉద్యమ నాయకులు యార బాలకృష్ణను పర్వతగిరి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ అరెస్టులతో ఎమర్జెన్సీ ని తలపిస్తున్న రేవంత్ పరిపాలన ఓయూలో నిరసన తెలిపే జీవో ఎత్తేసే వరకు, హామీల అమలకై పోరాటం నిరంతరం జరుగుతుందని ఏ చిన్న కార్యక్రమం ఐనా అరెస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు.

## మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఘనస్వాగతం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సాగునీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, తదితరులతో హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాదుల ప్యాకేజీ 3 లో భాగంగా నూతనంగా నిర్మించిన పంపు హౌస్ మోటార్లను ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

**హైదరాబాద్,మార్చి18(జై భీమ్ డెస్క్):**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మోడీ ప్రభుత్వం తెచ్చే విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం

**రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిది**
**కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి**
**యూజీసీ నూతన ముసాయిదాతో ప్రైవేటీకరణ దిశగా విశ్వవిద్యాలయాలు**
**కేయూలో పిడిఎస్.యు. విద్యార్థుల ర్యాలీ, యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బిజెపి ప్రభుత్వం విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకువచ్చే సంస్కరణలు దేశ సమైక్య స్ఫూర్తికి ,లౌకిక వ్యవస్థ మనుగడకు ,ప్రజల ఐక్యతకు, దేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతున్నదని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అన్నారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కెయు లైబ్రరీ నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించటం జరిగింది. అనంతరం కామర్స్ సెమినార్ హాల్ లో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అధ్యక్షతన యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ వై.వెంకయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యారంగ నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిదని ప్రశ్నించారు. దేశ అభివృద్ధి, సమాజ పురోభివృద్ధి ధ్యేయంగా విద్య రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన మోడీ ప్రభుత్వం, దేశంలో మతోన్మాదఅభివృద్ధి, పెట్టుబడిదారుల ప్రయోజనాలే ధ్యేయంగా సంస్కరణలకు పూనుకోవటం చాలా దుర్మార్గమన్నారు. దేశంలోని విద్యావేత్తలు మేధావులు ప్రజాస్వామిక వాదులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో నూతన జాతీయ విద్యా విధానం- 2020, యూజీసీ నూతన ముసాయిదా- 2025 తీసుకు వచ్చిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయాలను పూర్తి సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించే అధికారం గవర్నర్లకు అప్పగించడం రాజ్యాంగానికి విరుద్ధమని, ఎలాంటి బోధనా అనుభవం లేని వారిని సైతం వైస్ ఛాన్సలర్ లుగా నియమించుకోవచ్చననే నిబంధనను ముసాయిదాలో చేర్చడం అంటేనే భవిష్యత్తులో ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు యూనివర్సిటీ లను అప్పగించే కుట్ర కోణం దాగి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన విశ్వవిద్యాలయాల మనుగడ, స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోల మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో మనువాద రాజ్య స్థాపనలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రైవేటీకరిస్తూ, దళిత గిరిజన, బహుజన వర్గాల విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలకు గండి కొడుతున్నదనే విషయాన్ని నేటి విద్యార్థి, యువత గ్రహించాలన్నారు. పాలకులు అనుసరించే విద్యారంగ వ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, భాస్కర్, ఎర్ర అఖిల్, నరేందర్ ,సాయి, సహాయ కార్యదర్శులు వెంకటేష్, సంధ్య, రాకేష్, సురేష్, కోశాధికారి మహేందర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు పి. అనూష, కేయూ అధ్యక్షులు బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, గణేష్, యాదగిరి, వంశీ, వినయ్, శ్రీజ ,సాధన, మల్లేష్, చారి, పెరియార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని భావించే వారి ఉచ్చులో పడొద్దు

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు జరిగే పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో నిర్వహించిన కుల సర్వేను తప్పుబడితే బీసీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని విడమరిచి చెప్పారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్రంలోని ఆయా బీసీ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2026 లో జరిపే జన గణనలో కులగణన చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. మనం అందరం కలిసి కొట్లాడితే కుల గణనను ఎందుకు చేర్చరు. కొట్లాడితే తెలంగాణ రాలేదా? కొట్లాడితే దేశానికి స్వతంత్రం రాలేదా? కొట్లాడితే జన గణనలో కుల గణన ఎందుకు చేర్చరు. జన గణనలో ఒకసారి కులగణన చేర్చితే ఆ తర్వాత ప్రతి పదేళ్లకోసారి మరింత స్పష్టత వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములం కావడం మాకు గర్వకారణంగా ఉంది. దీన్ని తప్పుబడితే బీసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి పూర్తి మద్దతుగా నిలబడుతా. ఈ సర్వే పునాది లాంటిది. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. ఈ కుల గణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని భావించే వారి ఉచ్చులో పడొద్దు అని హితవు చెప్పారు.



# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

**వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు**
**త్వరలో వాట్సాప్ ద్వారా టిటిడి సేవలు**
**నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం**
**విజిబుల్ గవర్నెన్స్.. ఇన్విజిబుల్ గవర్నమెంట్**
**వాట్సాప్ గవర్నెన్స్‌పై చర్చలో మంత్రి లోకేశ్**

**అమరావతి,మార్చి18(జై భీమ్ డెస్క్):**

పాదయాత్రతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్నిపూర్తిగా అర్థం చేసుకున్నానని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పౌరసేవలను ఈ సేవగా మార్చి..ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని అన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే.. చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదని, అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని నిర్ణయించామని చెప్పారు. సులువుగా సర్టిఫికేట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్స్ తెచ్చామని, 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని తెలియజేశారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని నారా లోకేష్ పేర్కొన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై శానసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్ధం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించు కున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు. ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు. బటన్ నొక్కితే అన్ని సేవలు అందుబాటులో వచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ సేవలు కూడా అందదుబాటులోకి రావాలని సంకల్పించామని అన్నారు. ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు. ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ-పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు- మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైడ్రా కమిషనర్ రంగనాథ్?ఫోన్ చేసినా రెస్పాండ్ కారని.. ముందు నోటీసులు ఇచ్చి ఆ తర్వాత హైడ్రా సెటిల్మెంట్లు చేస్తోందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రాపై అధికార పార్టీ ఎమ్మెల్యే విమర్శలు చేయడం పొలిటికల్ సర్కిల్స్?లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. వంశీరాం మ్యాన్ హట్టన్? కంపెనీపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని.. ఆయన కేవలం ఖాజగూడలోని తౌతోని కుంట, భగీరదమ్మ చెరువుల గురించి మాత్రమే గతేడాది ఫిర్యాదు చేశారని క్లారిటీ ఇచ్చారు. ఫోన్ కాల్?కు రెస్పాండ్ కాకపోయిన.. ఏవైనా ఫిర్యాదులు చేయాల్సి ఉంటే వాట్సాప్ మేసేజ్ చేసినా స్పందిస్తామని చెప్పారు. అలాగే.. ప్రజాప్రతినిధులు చేసే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తోందని ఆరోపించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.. అందుకు సంబంధించి ఏవైనా ఆధారాలు ఉంటే పోలీసులు, విజిలెన్స్ లేదా ఏసీబీ దృష్టికి తీసుకెళ్లవచ్చని అన్నారు. నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసిన గ్రేటర్ అధికారులు

**మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని వైనం**



**వరంగల్ (జిడబ్ల్యూఎంసి) జై భీమ్ న్యూస్**

గత మూడేళ్ళగా మున్సిపల్ కార్పొరేషన్ కు బకాయి పడి ఉన్న ఆస్తి పన్ను రూ. 44 లక్షలు చెల్లించని కారణం గా కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ లోని జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ జయ నర్సింగ్ కళాశాల యాజమాన్యం కోర్టులో కేసు కొనసాగుతుందని చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని గుర్తించిన బల్దియా పన్నుల అధికారులు బకాయి పడి ఉన్న పన్నులు చెల్లించాలని కోరుతూ రెడ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో మంగళవారం ఉదయం నర్సింగ్ కళాశాల విద్యార్థులను సిబ్బందిని బయటికి పంపించి కళాశాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. బల్దియాకు చెందిన అధికారులు గత వారం రోజులుగా ప్రాపర్టీ టాక్స్ చెల్లింపు విషయంలో ఇప్పటికే సుమారు 356 ప్రాపర్టీలను సీజ్ చేయడం జరిగిందని, నగర ప్రజలు ప్రాపర్టీ, నల్లా బకాయి వెంటనే చెల్లించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ యూసుఫోద్దిన్ ఆర్ఐలు సురేష్, రజని, భరత్, చంద్ర, శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు తదితరులు

## కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ సానుభూతిపరుడి భూమికే రక్షణ కరువు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఎండోమెంట్ శాఖ ముసుగులో సినిమా డైరెక్టర్ సయ్యద్ రఫీ భూమి కబ్జా.. మంత్రి కొండా సురేఖ ఆదేశాలను కూడా లెక్క చేయకుండా పిల్లర్లు కట్టించిన గుడి ఈవో, అధికారులు... తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, గద్దర్‌తో కలిసి ఇంకెన్నాళ్ళు అనే సినిమాను తీసిన సయ్యద్ రఫీ.. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎల్లమ్మ గుడికి సోదరభావంతో 4 ఎకరాల 4 గుంటల భూమిని దానం చేసిన రఫీ అనే వ్యక్తి, తన నలుగురు సోదరులు.. రఫీ ఇచ్చిన భూమి ప్రస్తుత విలువ దాదాపు రూ.32 కోట్లు... ఆ భూమి పక్కన ఉత్తరం వైపు సర్వే నంబర్ 264లో 32 గుంటల తమ ప్రైవేట్ భూమిని ఆ గుడి ఈవో, ఇంకా కొందరు కలిసి ఎండోమెంట్ ముసుగులో కబ్జా చేస్తున్నట్లు ఆరోపించిన రఫీ.. ఆ గుడి ఈవో ఇంకా కొందరు కలిసి, రెండో శనివారం, ఆదివారం రోజుల్లో రాత్రిపూట లైట్లు పెట్టి మరీ ఎండోమెంట్ ముసుగులో కబ్జా చేస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఫిర్యాదు చేసిన రఫీ దీనిపై అధికారులకు కొండా సురేఖ ఆదేశాలు ఇచ్చినా బేఖాతరు చేసి పనులు జరుపుతున్న అధికారులు, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, ఎల్లమ్మ గుడి ఆలయ ఈవో కలిసి కబ్జాలు చేస్తున్నారని ఆరోపణలు, ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈ దుశ్చర్యలను తక్షణమే నిలిపివేసి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రఫీ, అతని సోదరులు డిమాండ్ చేశారు.

# దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది





**పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చాం**

**రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వచ్చిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి. దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటి పారుదల,ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 కింద పంప్ హౌస్ పనుల పురోగతిపై సమీక్ష, పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. వాస్తవానికి పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రారంభ కార్యక్రమం బుధవారం జరగాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం, కేబినేట్ సమావేశాలు బుధవారం ఉండటంతో పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఎంత రాత్రి అయినా మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి ప్రయాణమౌతామన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఇటీవల కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ని కలిసినట్లు చెప్పారు. దేవాదుల లాంటి ప్రాజెక్టులకు బ్యాలెన్స్ ఫండ్ ను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సరైన విధంగా డాక్యుమెంటేషన్ అసంపూర్తిగా ఉందన్నారు. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి బ్యాలెన్స్ ఫండ్ను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దోహదపడుతుంద న్నారు. దేవాదుల ఆయకట్టు కింద వివిధ కారణాల చేత సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్న సమాచారం తమకు అందడంతో ఇక్కడికి ఇంత తొందరగా రావాల్సి వచ్చింది అన్నారు. పంటల సాగులో రైతులను తప్పనిసరిగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఇక్కడి పంప్ హౌస్ ఆన్ చేయడం ద్వారా నీటిని అందించేందుకు వచ్చామన్నారు. అందుకే ఇక్కడికి వచ్చి అధికారులతో సమీక్ష నిర్వహించి స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈరోజు వచ్చామన్నారు. సాగునీటిపారుదల, సంబంధిత కంపెనీ అధికారులను సమన్వయం చేసి ఎంత రాత్రి అయినా స్విచ్ ఆన్ అయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి వెళ్తామన్నారు. ఇక్కడి పంపు హౌస్ లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఇబ్బందులు ఉన్నాయో ప్రత్యక్షంగా సమీక్షించేందుకు వచ్చినట్లు చెప్పారు. పరోక్షంగా చలి వాగు నీరు వదిలేయడానికి, పరకాల భూపాల్ పల్లి కి వదిలేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ పంపును ఆన్ చేయడంలో సమస్య ఎదురయిందన్నారు. ఈ పంపును ఆన్ చేయడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ పంప్ హౌస్ ద్వారా ప్రత్యక్షంగా స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి జనగామ, పరోక్షంగా పరకాల భూపాల్ పల్లి, కొంత వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం అందరికీ తెలుసునని అన్నారు. దేవాదుల ఫేజ్ 1,2,3ని పూర్తిగా సమీక్షించి హైదరాబాద్ నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన నిధులను కేటాయించి అన్ని ఫేజ్ లను పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తో చర్చించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాదులకు ప్రాజెక్టును దివంగత రాజశేఖరరెడ్డి 2004లో చుట్టారని అన్నారు. చుట్టారని. జల యజ్ఞంలో భాగంగా ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి నీటితో ఈ ప్రాంతాన్ని సశేషంలను చేసేందుకు వాదుల ఆనాటి ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ఫేజ్ 1 లో లక్షా నాలుగు వేల ఎకరాలు, ఫేస్ టూ 1,50,000 ఎకరాలు, పేజ్ 3లో మూడు లక్షల 50 వేల ఎకరాలు లక్ష్యంగా శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఫేజ్1 పూర్తయింది అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ముఖ్యమంత్రులుగా ఉన్న అయంలో ఫేజ్ 2 పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. విభజన తర్వాత దేవాదులు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యమైందన్నారు. ఏఐబీపీలో చేర్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించుకున్నామని అన్నారు. మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలోనే పేజ్ 3 పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే పెట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లా తో పాటు సూర్యాపేట, సిద్దిపేటలను ఆయకట్టు ద్వారా కొద్ది వాటి నిధులతో అద్భుతమైన ఈ కార్యక్రమం పూర్తి చేయవచ్చనే ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారని చెప్పారు. అనుకున్న ఆయకట్టు కంటే రైతులు ఎక్కువగా సాగు చేయడం వలన రెండో పంట సాగుకు రైతులకు నీటి ఇబ్బందుల్లో కలుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నీళ్లు అందించాలనే ఉద్దేశంతోనే బడ్జెట్ సమావేశాలు ఉన్నా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ముందు రైతు శ్రేయ సు ముఖ్యమైన ఉద్దేశంతో దేవదూల మూడు ఫేస్ భారత్ మోటర్లను ఆనాటి ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాల వలన దేవాదుల ప్రాజెక్ట్ పై నిర్లక్ష్యం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగానే తాగునీరు సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి తాగునీటి సమస్యలు తలెత్తడానికి గత ప్రభుత్వ నిర్వాహమేనని అన్నారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి సాగునీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, సాగునీటి పారుదల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

**శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి**

**హైదరాబాద్,మార్చి18(జై భీమ్ డెస్క్):**

ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

## ఢిల్లీ నుంచి ఎప్పుడొస్తారు

**కొల్లేరు రైతుల సమస్యపై మాట్లాడాలి**

**డిప్యూటి సిఎం పవన్‌తో బొత్స మాటామంతీ**

**అమరావతి,మార్చి18(జై భీమ్ డెస్క్):**

అసెంబ్లీ సమావేశాల్లో అప్పుడప్పుడు ఆసక్తికర సంఘటనలు జరగడం సర్వసాధారణంగా చూస్తుంటాం. అధికార, విపక్ష నేతల మధ్య సరదా సంభాషణలు, సీరియస్ డిస్కషన్‌లు జరుగుతుంటాయి. సభలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు చేసుకునే నేతలు.. అసెంబ్లీ ప్రాంగణాల్లో మాత్రం వారి మధ్య చమత్కారాలు, సరదా మాటలు దొర్లుతుంటాయి. అప్పుడప్పుడు పలు సమస్యలపై కూడా చర్చలు చేస్తుంటారు. ఇప్పుడు ఏపీ అసెంబ్లీలోనూ ఇలాంటి సంఘటనే జరిగింది. డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గ్రూప్ ఫోటో సందర్భంగా వీరిద్దరి మధ్య ఓ అంశం చర్చకు వచ్చింది. ఎలా ఉన్నారు అంటూ డిప్యూటీ సీఎంను బొత్స పలకరించారు. గ్రూప్ ఫోటో అనంతరం తిరిగి వెళుతూ మరోసారి కాసేపు డిప్యూటీ- సీఎంతో బొత్స మాట్లడారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఎప్పుడు సభకు వస్తారు అని పవన్‌ను బొత్స అడిగారు. ఎప్పుడు వస్తారో చెపితే కొల్లేరులో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతులు డెలిగేషన్ వచ్చి కలుస్తుందని తెలిపారు. దీంతో ఎప్పుడు వచ్చేది చెబుతానని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు వాసుల అభ్యర్థనను డిప్యూటీ సీఎంకు దృష్టికి తీసుకొచ్చారు బొత్స. సుప్రీం కోర్టులో కేసు వేయడంతో ఈ నెల 9 నుంచి అటవీశాఖ సర్వే నిర్వహిస్తోందని.. మూడు నెలల్లోగా స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని గత ఏడాది డిసెంబర్‌లో సుప్రీం కోర్టు ఆదేశించిందని చెప్పారు. బుధవారం సుప్రీం కోర్టులో కొల్లేరు వ్యాజ్యంపై విచారణ జరుగనుందని.. దీంతో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఈ కారణంగా వారి డేలిగేషన్ వచ్చి కలుస్తారు -టైం ఇవ్వాలని బొత్స కోరారు. దీంతో ఢిల్లీ నుంచి రాగానే సమయం ఇస్తామని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. కాగా.. ఫొటో సెషన్ ముగించుకుని పవన్ లోపలికి వెళ్తున్న సమయంలో బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎమ్మెల్సీలు ఎదురొచ్చి మరీ డిప్యూటీ- సీఎంను కలిశారు. 'బాగున్నారా , ఆరోగ్యం ఎలా ఉంది' అంటూ పవన్‌ను బొత్స పలకరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ పరస్పరం కరచాలనం చేసుకున్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు సీఐటీడీ శిక్షణను ఉపయోగించుకోవాలి

**కేయూ కో ఎడ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.రమణ**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ అన్నారు. మంగళవారం కేయూ కో ఎడ్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఐటీడీ ఆరు వారు పైథాన్, ఆటో క్యాడ్ కోర్సులపై విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం ముగిసింది. శిక్షణ ఫిబ్రవరి5 నుంచి మార్చి 18 వరకు కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణ పాల్గొని మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు రియల్ టైమ్ పరిశ్రమ పరిజ్ఞానాన్ని పొందేందుకు వీలుగా సీఐటీడీ నేతృత్వంలో శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఐటీడీ హైదరాబాద్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కేయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సీఐటీడీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని చెప్పారు. రాబోయో రోజుల్లో పరిశ్రమల ఆధారిత కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో ఐసీటీడీ శిక్షకులు లలిత్, అశోక్ లు విద్యార్థులకు పలు అంశాలను విపులకరించి చెప్పారు. సమావేశంలో కార్యక్రమ సమన్వయకర్తలు లక్ష్మణానాయక్, దయాకర్, రమణబాబు, ఆర్డీ ప్రసాద్, డాక్టర్ ఎ.కుమారస్వామి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ

**షెడ్యూల్ కులాల సమస్యను పరిష్కరించిన ప్రభుత్వం**

**పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**




**నకిరేకల్ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలును విజయవంతం చేసిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. అత్యంత విశ్వాసంతో ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు, షెడ్యూల్ కులాల ప్రజల ముఖాల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. సాహసోపేతమైన నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలుపరచిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి షెడ్యూల్ కులాల ప్రజలందరితోపాటు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని హామీయిచ్చారు.ద

## ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

**శంభీపూర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,మార్చి18(జై భీమ్ డెస్క్):**

బిఆర్ఎస్ ఎంఎల్సి శంబిపూర్ రాజు, మంత్రి శ్రీధర్ బాబు మధ్య మాటల యుద్ధం నెలకొంది. శాసన మండలిలో ఎంఎల్సి శంబిపూర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోంది ఫోర్త్ సిటీ కాదు అని, ఫోర్ బ్రదర్స్ సిటీ- అని శంభీపూర్ రాజు అనడంతో శ్రీధర్ బాబు ఊగిపోయారు. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని బాబు హితువు పలికారు. శాసన సభలో ఇంతకంటే దారుణంగా మాట్లాడుతున్నారని శంబిపూర్ వివరణ ఇచ్చారు. వేరే సభ విషయాలు ఈ సభలో అనవసరమని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనడంతో ఈ అంశం సద్దుమణిగింది.

## ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

**రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,మార్చి18(జై భీమ్ డెస్క్):**

ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.



# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్


చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

## విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

## అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ



బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

## అభినయకు కాబోయే భర్త విశాల్ కాదు..కార్తీక్

తమిళనాడుకు చెందిన అభినయ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అభినయ మొదటి తెలుగు సినిమా 2009లో వచ్చిన "నాడోడిగల్" మలయాళ సినిమాకు రీమేక్ అయిన "శంభో శివ శంభో". రవితేజ హీరోగా వచ్చిన శంభో శివ శంభో సినిమాలో అవకాశం దక్కించుకొని చాలా ఫేమస్ అయింది. అలానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగా కూడా నటించి ప్రశంసలు అందుకుంది. ఆమె నటనతో ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారు. కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అభినయ .. మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే కొద్ది రోజుల క్రితం అభినయ నిశ్చితార్థం చేసుకుంది. ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయ పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఎవరు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనే విషయాల గురించి ఆరాలు తీసారు. కొందరైతే విశాల్‌తో ఈ అమ్మడి వివాహం జరగబోతుందంటూ ప్రచారాలు చేశారు. కాని అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసి అందరిలో ఉన్న అనేక అనుమానాలని పటాపంచలు చేసింది.కార్తీక్.. హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి కాగా, ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో కూడా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. మరి పెళ్లి తేది ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏది ఏమైన అభినయ పెళ్లి పీటలు ఎక్కుతున్ననేపథ్యంలో ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM